క్లుప్తంగా

ప్రకృతి విపత్తులపై విద్యార్థులకు అవగాహన



అగ్నిప్రమాదాలు, ప్రకృతి విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కర్నూలు : అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలి? ప్రకృతి విపత్తులు, వరదలు, సునామీలు సంభవించినప్పుడు మనల్ని మనం ఎలా కాపాడుకోవాలనే విషయాలపై విద్యార్థులకు అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి చిన్నబజారి ఆధ్వర్యంలో నగరంలోని సిల్వర్‌జూబ్లీ డిగ్రీ కాలేజీ బాయ్స్ హాస్టల్‌లో బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. వంట గ్యాస్ ప్రమాదం జరిగినప్పుడు వాటిని ఎలా అరికట్టాలి? తదితర అంశాలపై డెమో నిర్వహించారు. సిల్వర్‌జూబ్లీ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎస్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది రంగస్వామి, హనుమంతు, నరసింహులు, రామాంజనేయులు, రాంబాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రేపు బండలాగుడు పోటీలు

ఓర్వకల్లు: మండలంలోని నన్నూరు గ్రామంలో శుక్రవారం ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు చెన్నారెడ్డి తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో పాలపళ్ల విభాగంలో పోటీలు జరుగుతాయని చెప్పారు. తొలి 10 స్థానాల్లో నిలిచే వారికి వరుసగా రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.5 వేలు, రూ.4 వేల చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి గల ఎద్దుల యజమానులు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు 9573442294, 9704383745 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కారును ఆపి బెదిరించిన దుండగులు

మహానంది: నంద్యాల నుంచి మహానందివైపు కారులో వెళ్తున్న ప్రయాణికులను తమ్మడపల్లె మలుపు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు బెదిరించిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. కారులో వస్తున్న వారిని గంగమ్మ గుడి సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద ఆపి బెదిరించారు. తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పలువురిని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

వడదెబ్బతో కూలీ మృతి

పగిడ్యాల: మండల పరిధిలోని పాత ముచ్చుమర్రిలో ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లిన కూలీ వడదెబ్బ బారినపడి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొల్లెద్దుల ఏసేపు(41) ఉపాధి హామీ పథకం కింద పంట కాలువల్లో పూడిక తీత పనులు చేసేందుకు వెళ్లాడు. ఉదయం పని ప్రదేశంలోనే స్పృహ తప్పి పడిపోయాడు. గమనించిన కుటుంబీకులు నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు విడిచాడు. మృతునికి భార్య సుజాత, హేమంత్, సుధీర్, చినబాబు పిల్లలు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

టికెట్ ఇవ్వనందుకు పార్టీ మారి నిందలా?

ఎమ్మిగనూరుటౌన్: ఎంపీ/ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోవడంతో గుర్తింపునిచ్చిన పార్టీని వదిలి టీడీపీలో చేరి ఇప్పుడు నిందలు వేస్తున్నావా సంజీవా అని వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బుట్టా రంగయ్య, బీసీ సంఘం జాతీయ నాయకుడు నక్కలమిట్ట శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. కర్నూలు ఎంపీ సంజీవకుమార్‌కు పార్టీ టికెట్ ఇవ్వలేదన్న అక్కసుతో వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేసి, ఎంపీ పదవికి మాత్రం స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయకుండా డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎంపీగా ఐదేళ్లు కొనసాగిన సంజీవ్‌కుమార్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు ఎంతమేర సహకరించారో ఆయనకే తెలియాలన్నారు. రాష్ట్ర శాప్ నెట్‌వర్క్ చైర్మన్ వెంకటేష్, పద్మశాలి సంఘ అధ్యక్షుడు విశ్వనాథ్ రమేష్, కౌన్సిలర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

జగదానందకారక.. జయ జానకి నాయక

- వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు
- మార్మోగిన శ్రీరామ నామం
- కనులపండువగా సీతారాముల కల్యాణోత్సవం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- శ్రీరామ సశ్చరితను వివరించిన పండితులు



చౌరస్తా ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవ దృశ్యం



రామలింగేశ్వర్‌నగర్ పార్కులో సీతారాముల కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



అన్నప్రసాదం వడ్డిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సీతారాముల పల్లకోత్సవ సేవలో ఎమ్మెల్యే కాటసాని

కర్నూలు కల్చరల్: నగరంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని బుధవారం సీతారామ, ఆంజనేయ స్వామి ఆలయాల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. వసంత రుతువు చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నం అభిజిత్ ముహూర్తంలో సీతారాముల కల్యాణాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. సీతా సమేత శ్రీరాముడి కల్యాణం వీక్షిస్తూ భక్తులు మంత్రముగ్ధులయ్యారు. పండితులు శ్రీరామ పర్వదినం విశిష్టతను వివరించారు. ఆలయ కమిటీలు, నిర్వాహకులు భక్తులకు వడపప్పు, పానకం ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజలతో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

☛ ఓల్డ్‌సిటీలోని రాంబొట్ల ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కేడీసీసీబీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు చిత్రా సత్యనారాయణమ్మ, వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంట్ డిప్యూటీ రీజనల్ కో- ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బీవై రామయ్య, కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఏఎమ్‌డీ ఇంతియాజ్, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ నగరూరి దీప్తి, ఈఓ దినేష్, కార్పొరేటర్లు నగరూరి శ్రీనివాస్, గాజుల శ్వేతారెడ్డి, హర్షియా ఫర్హీన్, వైఎస్సార్‌సీపీ నాయకులు శేషయాదవ్, మొయిన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

☛ బళ్లారి చౌరస్తాలోని అభయాంజనేయస్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో రంగాపురం మద్దిలేటి స్వామి ఆలయం ఈఓ రామాంజనేయులు, ఆలయం ఈఓ ఆదిజంబులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

☛ వీఆర్ కాలనీ రామలింగేశ్వర్‌నగర్ పార్కులో శ్రీరామ నవమి వేడుకలు, సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో కార్పొరేటర్ రాజేశ్వరరెడ్డి, గోశాల చైర్మన్ ఆదిమోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

☛ శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వీఆర్ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయం కల్యాణ మండపంలో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వేలాది మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

☛ వీఆర్ కాలనీ చిన్మయ మిషన్ కేంద్రంలో జరిగిన వేడుకల్లో మిషన్ బాధ్యులు స్వామిని సుప్రేమానంద సరస్వతి సందేశమిచ్చారు. చిన్మయ మిషన్ అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, కోశాధికారి రత్న ప్రసాద్, ఆవోపా చీఫ్ కన్వీనర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

☛ అశోక్‌నగర్ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ద్వారకామాయి సాయిబాబా దేవస్థానంలో జరిగిన వేడుకల్లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ శమంతకమణి, ఆలయ కమిటీ కార్యదర్శి లక్ష్మణ గౌడ్, కోశాధికారి రవీంద్రనాథ్, సభ్యులు సాయిబాబ, రామ్మోహన్, జయమ్మ, ఇందిరమ్మ పాల్గొన్నారు.

☛ స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో ఆలయ మేనేజింగ్ ట్రస్టీ శివరామకృష్ణ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

☛ ఓల్డ్‌సిటీలోని లలితా పీఠంలో జరిగిన వేడుకల్లో పీఠాధిపతి మేడా సుబ్రహ్మణ్య స్వామి సందేశమిచ్చారు.

☛ గణేష్‌నగర్‌లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి, సోమనాథేశ్వర స్వామి ఆలయం, నెహ్రూనగర్‌లోని సత్యసాయి మందిరం, శరీన్ నగర్ సద్గురు త్యాగ రాజ సీతారామాలయం, కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంకల్‌బాగ్‌లోని హరి హర క్షేత్రం, బుధవారపేట ఈశ్వర ఆంజనేయ స్వామి ఆలయం, కొత్తపేట, శ్రీరామనగర్‌లోని సీతారామాంజనేయ స్వామి ఆలయాలు, ఓల్డ్‌సిటీలోని రాంబొట్ల దేవాలయం, తెలుగు గేరిలోని చిన్న ఆంజనేయ స్వామి దేవాలయం, రెవెన్యూ కాలనీలోని భరతమాత ఆలయం, ఇస్కాన్ జగన్నాథ మందిరం,వడ్డేగేరిలోని కోదండరామాలయం, గోశాల, పేట ఆంజనేయస్వామి ఆలయం, కొత్తపేట కోదండరామాలయం,శరీన్ నగర్‌లోని సద్గురు త్యాగరాజ సీతారామాలయం, మారుతి నగర్‌లోని మారుతి రామేశ్వర ఆలయం, ఓల్డ్ సిటీలోని దండేగేరి సీతారామాలయం, సాయిబాబా భక్త మండలి ఆధ్వర్యంలో దక్షిణ షిరిడీ సాయిబాబ దేవస్థానంలో వేడుకలు వైభవంగా జరిగాయి. ఆయా ఆలయాల ఈఓలు, కమిటీలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

కల్లూరు: కల్లూరు అర్బన్ వీకర్ సెక్షన్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, కల్లూరు పరిధిలోని ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన సీతారాములకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీతారాముల పల్లకోత్సవ సేవలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్వేతారెడ్డి, లక్ష్మీరెడ్డి, నాయకులు భీమాశంకర్ రెడ్డి, సుకుమార్, ధర్మ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాలయంలో కల్యాణ మూర్తుల ఊరేగింపు



కొత్తపేట రామాలయంలో..



హారతి ఇస్తున్న స్వామిని సుప్రేమానంద సరస్వతి



రాంబొట్ల దేవాలయంలో సీతారాముల కల్యాణం



వేడుకలను తిలకిస్తున్న భక్తజనం

టీడీపీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు రద్దు

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్



చిరువ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఇంతియాజ్, బీవై రామయ్య, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి తదితరులు

కర్నూలు (టౌన్): ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు అసెంబీ అభ్యర్థి ఇంతియాజ్ అన్నారు. ఇప్పటికే ఆ పార్టీ నేతలు వలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ మారుస్తామని ప్రకటించారన్నారు. సంక్షేమ పథకాలు, వలంటీర్, సచివాలయ వ్యవస్థలు కొనసాగాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి నగరంలోని 3వ వార్డు బండిమెట్టలో ఇంటింటికీ ఇంతియాజ్ పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక వార్డు కార్పొరేటర్ షేక్ షాజహాన్ పర్వీన్ ఆధ్వర్యంలో కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యే, కర్నూలు పార్లమెంట్ డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ ఎస్వీ మోహన్‌రెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. చిరు వ్యాపారులతో మాట్లాడి పార్టీకి అండగా నిలబడాలని కోరారు. అనంతరం ఇంతియాజ్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేళ్ల పాటు ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఈ ఐదేళ్ల ఎక్కడా కనిపించని తెలుగుదేశం నాయకులు ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడటంతో హడావుడి చేస్తున్నారన్నారు. అధికారం కోసం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఏ వర్గానికీ న్యాయం చేయని చంద్రబాబును నమ్మితే నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. మహిళలను మహారాణులుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బీవై రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే దమ్ము లేక చంద్రబాబు నాయుడు కనిపించిన ప్రతి పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన బాబు ప్రజలకు చేసిన మేలు శూన్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో వారంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ దేవపూజారి, ఎస్సీ సెల్ నాయకులు రైల్వే ప్రసాద్, తిరుమలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బండిమెట్టలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికీ కరపత్రాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మొయిజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేద్దాం..పార్టీని గెలిపించుకుందాం

- 50 వ వార్డులో 300 మంది మహిళలు టీడీపీ వీడి వైస్సార్‌సీపీలో చేరిక



కర్నూలు (టౌన్): 'ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. జగనన్న పాలనపై ప్రజల్లో మంచి స్పందన ఉంది. అందరం కలిసికట్టుగా సైనికుల్లా పనిచేసి ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం'మని ఆ పార్టీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నరసింగరావుపేటలోని పార్టీ నగర కార్యాలయంలో 50 వ వార్డుకు చెందిన 300 మంది మహిళలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. స్థానిక వార్డు కార్పొరేటర్ షేక్ అహమ్మద్, కొట్టం శ్రీను ఆధ్వర్యంలో చేరిన వారందరికీ అసెంబ్లీ అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన తనకు ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజాప్రతినిధిగా అవకాశం ఇస్తే నగరాభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. గత తెలుగుదేశం హయంలో మహిళలకు చేకూరిన మేలు శూన్యమన్నారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి సంక్షేమ పథకంలో మహిళలకే అధిక ప్రాధాన్యత లభిస్తుందన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలు తదితరవి అందులో భాగమన్నారు. ఇవన్నీ కొనసాగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.

ప్రజలు కోట్లను తరిమికొడతారు

బేతంచెర్ల: సీనియర్ నాయకుడని చెప్పుకునే టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డికి ఆలూరు సీటు ఇవ్వమంటే, ఎమ్మిగనూరు కుదరదంటే, ఆదోనిలో సాధ్యపడదంటే, కర్నూలులో కాదనప్పుడూ చివరకు డోన్‌కు వచ్చాడని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసిన కోట్లను ప్రజలు డోన్ నుంచి తరిమేస్తారన్నారు. బుధవారం పట్టణంలోని షిర్డీ సాయి కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన మాట్లాడారు. నియోజకవర్గంలో గ్రామాల పేర్లు కూడా తెలియని నాయకులు డోన్‌లో అభివృద్ధి ఏదీ అని అడుగుతున్నారన్నారు. తన వెంట వస్తే దగ్గరుండి అభివృద్ధిని చూపిస్తానన్నారు. కేంద్ర మంత్రిగా, ఎంపీగా ఉన్నత పదవులు అనుభవించిన కోట్ల తన సొంత గ్రామం లద్దగిరికి రోడ్డు వేసుకోలేదని, అలాంటి వ్యక్తి డోన్‌లో రోడ్లు వేశారంటే ఎలా నమ్ముతారన్నారు. కేంద్ర రైల్వే మంత్రిగా కోచ్ ఫ్యాక్టరీ కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. వర్ష పాతం ఆధారంగా బేతంచెర్ల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటిస్తే ప్రతిపక్షాలకు కడుపుమంట ఎందుకున్నారు. కరవు ప్రాంతంగా ప్రకటించేది కేంద్ర ప్రభుత్వం అనే విషయం తెలియక పోవడం విడ్డూరమన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

- టీడీపీని వీడిన మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, కర్నూలు మండల కన్వీనర్
- కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక

కర్నూలు సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. తెలుగు దేశం పార్టీ నుంచి పలువురు అధికారపార్టీలోకి వస్తున్నారు. బుధవారం ఆ పార్టీ కర్నూలు పార్లమెంట్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ సాహెబ్, కర్నూలు రూరల్ మండల అధ్యక్షుడు బి.శివ శంకర్ నాయుడు తెలుగుదేశంకు రాజీనామా చేసి కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు గీత కార్మికుల ఆర్గనైజింగ్ సెక్రటరీ యూనిట్ ఇన్‌చార్జ్ జి.సురేంద్రగౌడ్, ఆర్.కొంతలపాడు బూత్ ఇన్‌చార్జ్ బి.నారాయణ, టీడీపీ ఎస్సీ సెల్ మండల కార్యదర్శి శ్రీనివాసులు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎం.నిజాముద్దీన్, రేమట, ఈ.తాండ్రపాడు, గొందిపర్ల, కల్లూరు అర్బన్ గీతా ముఖర్జీ నగర్‌కు చెందిన వందలాది మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్‌ఆర్‌సీపీలో చేరారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్, కుడా చైర్మెన్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. అయితే, అధికారం కోసం ప్రతిపక్ష నాయకులు మాయమాటలు చెబుతున్నారని, వారిని నమ్మి మోసపోవద్దన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన టీడీపీ నాయకులు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో తాము కోడుమూరు ఎమ్మెల్యేగా డా.సతీష్‌ను, ఎంపీ అభ్యర్థిగా బీవై రామయ్యను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యక్రమంలో 40 వార్డు కార్పొరేటర్ విక్రమ్‌సింహారెడ్డి, గొందిపర్ల సర్పంచ్ శ్రీనివాసులు, తాండ్రపాడు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులోనే కోడుమూరు అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ



మాట్లాడుతున్న కోడుమూరు ఆర్‌ఓ శేషిరెడ్డి

కర్నూలు(సెంట్రల్): కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థులు కర్నూలు ఆర్‌డీఓ కార్యాలయంలో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుందని ఆ నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, కర్నూలు ఆర్‌డీఓ ఎం.శేషిరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 25వ తేదీ వరకు (ఆదివారాలు, సెలవు రోజులు మినహాయించి) ప్రతి రోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మధ్యాహ్నం 3.05 గంటల వరకు ఆర్‌ఓ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న అభ్యర్థులకు టోకెన్‌లు ఇచ్చి నామినేషన్‌కు రాత్రి వరకైనా అవకాశం కల్పిస్తామన్నారు. గుర్తింపు పొందిన పార్టీల నుంచి అభ్యర్థి అయినా, లేకుంటే అతని తరఫున అదే నియోజకవర్గానికి చెందిన ఒక ప్రపోజర్ నామినేషన్ వేయవచ్చన్నారు. రిజిస్టర్ పార్టీ లేదా స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లకు 10 మంది బలపరచే వారు ఉండాలని వివరించారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు తమ వాహనాలను ఆర్‌ఓ కార్యాలయానికి 200 మీటర్లలో నిలుపుదల చేయాలని, అక్కడి నుంచి మూడు వాహనాలను మాత్రమే 100 మీటర్ల దూరం వరకు అనుమతిస్తామన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థితోపాటు నలుగురు వ్యక్తులను మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లాలన్నారు. ఇందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించి నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలన్నారు. అసెంబ్లీ ఎన్నికకు నామినేషన్ వేసే అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్‌గా రూ. 10 వేలు చెల్లించాలని, అయితే ఇందులో ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మినహాయింపుతో 5 వేలు చెల్లిస్తే సరిపోతుందని వివరించారు. సెక్యూరిటీ డిపాజిట్‌ను నగదు రూపంలోనైనా, ట్రెజరీ రిసిప్ట్ ద్వారా మాత్రమే చెల్లించవచ్చన్నారు. ఫారం-26లో అభ్యర్థులు వారిపై ఉన్న కేసులు, అప్పులు, ఉద్యోగం, ఇతర అన్ని రకాల వివరాలు నమోదు చేయాలన్నారు. నామినేషన్ ఫామ్‌లో ప్రతి కాలాన్ని పూర్తి చేయాలని, అలాగే తప్పులు లేకుండా అఫిడవిట్ సమర్పించాలన్నారు. అభ్యర్థులు గత పదేళ్లలో ఏదైనా ప్రభుత్వం ఉద్యోగం చేసినట్లలైతే ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేవని నో డ్యూస్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. దీంతో పాటు అభ్యర్థులు ఫారం-ఏ, ఫారం-బీ ఒరిజినల్ కాపీలను తమకు ఇవ్వాలని తెలిపారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో యువనేత కాటసాని శివనరసింహారెడ్డి

కల్లూరు : కల్లూరు అర్బన్ 19వ వార్డుకు చెందిన 15 మంది యువకులు టీడీపీని వీడి బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 19వ వార్డు నాయకులు సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో యువనేత కాటసాని శివనరసింహారెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కిరణ్ మనోహర్ ఆదిత్య, వరుణ్, హక్, షారుఖ్, బాల మధు, రామ్, సాయి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు సైనికుల్లా పనిచేయాలని ఈ సందర్భంగా శివనరసింహారెడ్డి వారికి పిలుపునిచ్చారు.